కర్నూలు | నంద్యాల
వార్త
10 సెప్టెంబర్ 2025 బుధవారం పేజీలు 4

# వృద్ధురాలి హత్య కేసులో ఒకరు అరెస్టు..!

**కర్నూలు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**
కర్నూలు లో ఈనెల 1 వ తేదీ జరిగిన కర్నూలు టౌన్ , గణేష్ నగర్ కు చెందిన కాటసాని శిలలీల (75) హత్య కేసును కర్నూలు త్రీ టౌన్ పోలీసులు చేధించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిందితురాలి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇంట్లో పని మనిషి కురువ వరలక్ష్మి (49) హత్య చేసి శివలీల ఒంటి పై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. మెయిన్ రోడ్డు లో ఉన్న సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితురాలిని గుర్తించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితురాలి వేలిముద్రలు ఘటన జరిగిన ప్రాంతంలో గుర్తించామన్నారు. శివలీలను రోకలి బండతో తలపై కొట్టి హత్య చేసిందన్నారు. ముద్దాయి నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు , బ్యాంకు పాసు పుస్తకాలు, చెక్ బుక్ లు, హత్య కు ఉపయోగించిన రోకలి బండను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ గారితో పాటు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, పోలీసు సిబ్బంది ఉన్నారు.




## ప్రతి రైతు అకౌంట్లో.. మద్దతు ధర..జమ అవుతుంది

**జాయింట్ కలెక్టర్**

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**
మార్కెట్ యార్డు కు వచ్చిన ఉల్లి రైతులందరికీ రూ.1200 లు మద్దతు ధర అందుతుందని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.ఈ నెల 8 వ తేదీన వ్యవసాయ మార్కెట్ కమిటీ, కర్నూలుకు 8011 క్వింటాళ్ల ఉల్లి అమ్మకానికి రాగా, ఉదయం బిడ్డింగ్ ఒక సారి మధ్యాహ్నం 2.00 గంటల తరువాత మరొక బిడ్డింగ్ నిర్వహించడం జరిగిందని, 8011 క్వింటాల్ లలో ట్రేడర్లు 4978 క్వింటాళ్ళు కొనుగోలు చేశారని మార్క్ఫెడ్ వారు 3033 క్వింటాళ్ళను ప్రభుత్వం నిర్ణయించిన ధర తో కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ట్రేడర్లు కొనుగోలు చేసిన ఉల్లికి ధర వ్యత్యాసమును జీ.వో. ఆర్.టి నంబర్. 786 ప్రభుత్వం., లెటర్ నంబర్ఏజిసి 01ఎం.కె.టి.జి/393/2025 ఎం.కె.టి.జి ఐఐఐ తేదీ 08.09.2025 ప్రకారం మార్క్ఫెడ్ ద్వారా ఆ సంబంధిత రైతులకు ధర వ్యత్యాసం చెల్లించడం జరుగుతుందని జేసీ తెలిపారు..ట్రేడర్లు కొనుగోలు చేసిన సరుకుకు వ్యత్యాసం మార్కెట్ ద్వారానే రైతులకు చెల్లించడం వలన రైతులకు ఎటువంటి నష్టం లేదని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.1200 లకు రైతులందరికి అందుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. 2016 17 లో 7163 మంది రైతులకు రూ.7,06,97,856 రైతుల ఖాతాలకు ఉల్లి అమ్మకపు ధర వ్యత్యాసము పూర్తిగా చెల్లించడం జరిగిందని, రైతులకు ఎటువంటి బకాయిలు లేవు అని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ధర తేడాను చెల్లిస్తామని, ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందని, రూ. 6.50 కోట్లు ఎగ్గొట్టిందని కొన్ని పత్రికల్లో వచ్చిన విషయం అవాస్తవం అని జాయింట్ కలెక్టర్ తెలిపారు.



# ఆరబెట్టి.. గ్రేడింగ్ చేసిన..ఉల్లిని తీసుకురండి

**: మార్కెట్ యార్డుకు తెచ్చిన ఉల్లి తప్పకుండా కిలో రూ. 12 రూపాయల చొప్పున కొంటాం : జిల్లా కలెక్టర్**

**రైతులు ఉల్లిని ఆరబెట్టి, గ్రేడింగ్ చేసుకొని మార్కెట్ యార్డుకు తీసుకు రావాలని, మార్కెట్ యార్డ్ కు తెచ్చిన మొత్తం ఉల్లి కొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రైతులకు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కర్నూలు మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా పోలకల్ గ్రామం సి.బెళగల్ మండలం కు చెందిన తెలుగు వెంకట లక్ష్మమ్మ , సంఘాల గ్రామం, బెలగల్ మండలం, నాయుడు, సనగండ్ల గ్రామం గూడూరు మండలం కు చెందిన భరత్ కుమార్ రెడ్డి తెచ్చిన ఉల్లి ఉత్పత్తులను పరిశీలించారు. వీరితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరబెట్టిన మరియు గ్రేడింగ్ చేసిన ఉల్లిని మార్కెట్ యార్డుకు తీసుకుని రావలసిందిగా మీ గ్రామాల్లో మీరు రైతులకు చెప్పాలని, తొందరపడి పచ్చిగా ఉన్న ఉల్లి తీసుకురావద్దని వారికి తెలియజేశారు.**



**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలో పండించే ఉల్లికి మంచి పేరు ఉన్నదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత, అవసరం ఉన్నదని వారికి తెలియజేశారు. పచ్చిగా ఉన్న, గ్రేడింగ్ చేయని ఉల్లి దూర ప్రాంతాలకు వెళ్లే లోపల చెడిపోతుందని వారికి సూచించారు. ఈ విధంగా పంపడం వలన మన కర్నూలు ఉల్లికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. గత సంవత్సరం దాదాపు దేశమంతా మన ఉల్లి అమ్మకం చేసామని తెలిపారు. ప్రస్తుతం మహారాష్ట్ర మరియు మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ లలో ఉల్లి పంట బాగా పండటం వలన మన ఉల్లికి మంచి రేటు రావడం లేదని అందుకే రాష్ట్ర ప్రభుత్వం 12 రూపాయలు కేజీ చొప్పున కొంటూ ఉన్నదని తెలిపారు. కావున రైతులు బాగా ఆరబెట్టినవి, గ్రేడింగ్ చేసిన ఉల్లిని మార్కెట్ యార్డ్ కు తీసుకొని రావలసిందిగా కోరారు. ఇటువంటి ఉల్లికి మంచి రేటు ఉంటుందని తెలియజేశారు . మార్కెట్ యార్డుకు తెచ్చిన ఇటువంటి ఉల్లిని తప్పక కొనడం జరుగుతుందని తెలిపారు. ట్రేడర్లు తక్కువకు కొన్నా, 12 రూపాయలు వచ్చేలా, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో పండించే ఉల్లిని ప్రయోగాత్మకంగా కర్నూలు జిల్లాలో రైతులు పండించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు.మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి మాట్లాడుతూ మార్కెటింగ్ ఫెడరేషన్ శాఖ ఈ రోజు వచ్చిన ఉల్లి మొత్తం కొనడం మరియు రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వారి ఆదేశాల మేరకు రైతులకు సబ్సిడీ ధరతో మధ్యాహ్న భోజనము 15 రూపాయలకు మరియు రాత్రి భోజనము 10 రూపాయలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, కడప మార్కెట్ యార్డ్ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు , కర్నూలు మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఇసుక దోపిడీని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి**

**ఆదోని సెప్టెంబర్ 09 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా మరియు ఆదోని నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దోపిడీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆపడానికి ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి తెలియజేశారు. మంగళవారం ఆదోని నియోజ కవర్గం లోని ఇసుక తోలే టిప్పర్ల ఓనర్లు అంతా కలసి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి కలిసి మంత్రాలయ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఇసుక రీచులలో ఇసుక దోపిడీ ఏ విధంగా జరుగుతుందో ఎవరి కనుసన్నల్లో జరుగుతుందో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి సవినయంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు ఇల్లు కట్టుకోవడానికి దృష్టిలో ఉంచుకొని ఉచితంగా ఇసుక పథకాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా ఏపీలో తీసుకొస్తే కర్నూలు జిల్లాలో మాత్రం జరుగుతున్నదని దానిపైన ఇదివరకే సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ కి చాలా సీరియస్ గా కంప్లైంట్ చేసి వినతి పత్రం రాసి ఇసుక దోపిడీని ఆపాలని లేక రాశామన్నారు. ఈ యొక్క ఇసుక మాఫియా తో అధికారుల ఏమైనా చేతులు కలిపి ఇసుకో మాఫియా ముఠాకు సహకరిస్తున్నారన్న అనుమానం నాకు వస్తుందని కాబట్టి ఈ విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడి, ఉచిత ఇసుక ఇప్పించడంలో పారదర్శకత తీసుకువస్తామని ఎమ్మెల్యే పార్థసారధి హామీ ఇచ్చారు. ఇసుక టిప్పర్ల ఓనర్లకు ఇలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని తెలిపారు.



## ఆ సమాచారం అంతా.. గోప్యం?

**: రేషన్‌బియ్యం పట్టుబడినట్లు సమాచారం ఉన్నా.. అధికారికంగా బహిర్గతం కాని వైనం?**



**నంద్యాల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పట్టణ సమీపంలో రేషన్‌బియ్యం పట్టుకున్నట్లు సమాచారం ఉన్నా అధికారులు గోప్యంగా ఉంచారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రతినెల 10నుంచి 20తారీఖులో రేషన్ బియ్యం తరలివెళ్లున్నట్లు తెలుస్తుంది. గోస్పాడు, నూనెపల్లె నంద్యాల పట్టణంలో ముగ్గురు రేషన్‌మాఫియా నడిపిస్తున్నట్లు సమాచారం. భారీవాహనాలతో ప్రతినెల గుట్టుచప్పుడు కాకుండ తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి.. ఇదంతా మాఫియా కనుసన్నల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రతినెల రేషన్ బియ్యం తరలిపోతున్న విషయం అధికారులకు తెలిసినా వారికి అందవలసింది అందుతున్నట్లు సమాచారం. రేషన్ మాఫియా వివరాలు అధికారులకు తెలిసినా డబ్బు ఆశతో పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమాచారం ఎవ్వరైనా అందించాలనుకున్న ఫోను నో అన్సర్. తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కలుగుతుందేమో కాని అధికారి మాత్రం కనిపించరు. ప్రభుత్వం పేదల కడుపు నింపేందుకు రేషన్ బియ్యం అందిస్తే వాటిని విక్రయిస్తూ రాబందుల్లా తన్నుకు పోయి కోట్లు గడిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోపణలు ఎన్ని ఉన్నా వారు కదలరు మెదలరు. కనిపిస్తే చిరునవ్వుతో సమాధానమివ్వడం వారికి వెన్నతో పెట్టిన విద్య, నంద్యాలలో అధికారులకు రేషన్‌బియ్యం, కుందూ కలవృక్షాలనే చర్చసాగుతుంది. వీటితో కోట్లు గడించింది వాస్తవం కాదా అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కుందూలో నీరు పారుతుండటంతో మెరుసు మాఫియాకు అంతరాయం ఏర్పడింది. ఏదిఏమైనా అధికారులు రేషన్ బియ్యం పట్టుకున్నారా, ఏ మేరకు పట్టుకున్నారు అన్న వివరాలు మీడియాకు అందజేస్తే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లవుతుందని పలువురు సూచిస్తున్నారు.

## కొత్త పెద్దమ్మ, బూజునూరు వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో చోరీ

**- హుండీలోని నగదుతో పరారీ**
**- ఊరి చివరన చిల్లర డబ్బులను పడవేసి నోట్లతో పరారీ**
**- దొంగల కోసం వేట... సీసీ ఫుటేజీల పరిశీలన**





**గడివేముల, సెప్టెంబరు9, ప్రభాతవార్త;**
గడివేములలోని కొత్తఎద్దమ్మ ఆలయంలో, బూజునూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి హుండీ చోరీ జరిగిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. కొత పెద్దమ్మ ఆలయంలోని హుండీని దుండగులు ఎత్తుకెళ్లారు. హుండీలో నగదు సుమారుగానే ఉన్నట్లు స్థానిక సమాతచరం. అలాగే మండలంలోని బూజునూరు గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీని గుర్తు తెలియని దుండగులు చోరీ చేయడం జరిగింది. స్థానికులు, ఆలయ నిర్వాహకుల ద్వారా విషయం తెలుసుకున్న గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి ఆలయాల వద్దకు వెళ్లి పరిశీలించారు. హుండీని బూజునూరు సమీపంలోని పొలాల్లో పడేసి వెళ్లారు. అలాగే కొత్తపెద్దమ్మ గుడి వద్ద హుండీని తీసుకెళ్లి తలముడిపి బాట వద్ద వేయడంతో పోలీసులు స్థలానికి వెళ్లి పరిశీలించారు. చోరీ చేసిన వారి కోసం పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు.

# అన్నదాత పోరు ఆగదు..వైసిపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ..!

**కర్నూలు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఫల్యంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని అన్నదాతల తరఫున తమ పోరాటం ఆగదని వైయస్సార్సీపి నాయకుడు ఎస్వీ మోహన్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న యూరియా సమస్య తీరేవరకు తమ పోరాటం చేస్తామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులను దగాచేస్తున్న కూటమి సర్కార్ పై కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కర్నూలు నియోజకవర్గంలో కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో “ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు రైతన్నకు బాసటగా వై.యస్.ఆర్.సిపి తరపున రైతుల సమస్యల పరిష్కారానికి రైతులతో కలిసి కర్నూలు లోని చిల్డ్రన్ పార్క్ నుండి పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియాజేశారు.. ఈ కార్యక్రమంలో గంగుల ప్రభాకర్ రెడ్డి, స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి,కోట్ల హర్షా వర్ధన్ రెడ్డి, అదిమలపు సతీష్, మేయర్ తీ్రరామయ్య, అహ్మద్ అలీ ఖాన్, కర్నూలు నియోజకవర్గ కార్పొరేటర్లు, అనుబంధ విభాగం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు...






# అన్నదాత పోరుబాటలో.. కదంతొక్కి రోడెక్కిన రైతన్నలు..!

**: రైతులకు అండగా వైసీపీ, రైతు సంఘాల నేతలు**




**నంద్యాల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లాలో రైతన్నలు సాగు వదిలి యూరియా కోసం రోడెక్కి అన్నదాత అగచాట్లు పడుతున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఆందోళనలు చేస్తున్నా కూటమి ప్రభుత్వానికి నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని , కూటమి ప్రభుత్వంలో వ్యవసాయరంగం కుదేలైపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తా యూరియా కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్న రైతులకు ఎరువులు సరిపడా అందక పంట అదనులో యూరియా అందక దిగాలు పడుతున్నారు. ఈనేపథ్యంలో దిక్కుతోచని రైతన్నలు నేడు అన్నదాత పోరుకు సిద్ధం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అన్నదాతలకు అండగా నిలుస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు నంద్యాల, ఆళగడ్డ, పాణ్యం నియోజకవర్గాల నుండి పాణ్యం మాజీ ఎమ్మెల్యే మరియు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ ఛైర్మన్ పి.పి నాగిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పి మధుసూధన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ బాబున్నీసా, ఎం.పి.పి లు ప్రభాకర్, సైమన్, వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి, మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ డా. శశి కళ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్ బాష, సూర్య నారాయణ రెడ్డి, జిల్లా వైఎస్సార్సీపీ నేతలు, రామలింగా రెడ్డి, రైతు సంఘాల నేతలు, అన్నదాత పోరుబాట పట్టారు. అన్నదాత కష్టాలను తీర్చాలని యూరియా కొరత లేకుండా అందించాలని, ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నంద్యాల ఆర్ డీఓ విశ్వనాథ్ కు అందజేశారు. అన్నదాత పోరు కార్యక్రమానికి రైతులు కదంతొక్కారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ నేతలు మాట్లాడుతూ...రాష్ట్రంలో గత రెండు నెలలుగా యూరియా కొరతతో రైతన్నలు రోడెక్కారని, కూటమి ప్రభుత్వం యూరియా నిల్వలు ఉన్నాయని చెబుతున్నారని, అయితే రాష్ట్రంలో ఏ గ్రామంలో చూసినా యూరియా కోసం రైతులు ఎందుకు అగచాట్లు పడుతున్నారని ప్రశ్నించారు. యూరియా కొరత ఉందని టీడీపీ అనుకూల పత్రికల్లో కూడా ప్రధాన శీర్షికల్లో వార్తలు వస్తున్నా కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన రీతిగా వ్యహరించడం జరుగుతుందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించలేకపోతున్నారని, ఉల్లిధర పడిపోయిన పరిస్థితిలో ప్రభుత్వం మద్దతు ధర కల్పించలేదన్నారు. కూటమి ప్రభుత్వం మంచి చేస్తే రైతులు ఎందుకు రోడ్కెక్కుతారని సూటిగా ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు వ్యవసాయంపై అవగాహన లేదన్నారు. వైసీపీ పాలనలో వ్యవసాయం పండగలా ఉన్నదని, నేడు వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో ఉందని విమర్శించారు. అధికారయంత్రాంగం నిద్రపోతున్నదని, యూరియా పంపిణీలో టీడీపీ వారే వారికి చెందిన రైతులకే యూరియాను అందించి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. నాడు రైతులపై భషీర్ బాగ్ లో జరిగిన కాల్పులు నేటికి రైతన్నలు నురచిపోలేదన్నారు. రైతులకు పార్టీలు అంటగట్టడం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతన్నల సమస్యలను పరిష్కరించాలని వారి ఆవేదనను అధికారులకు విన్నవించేందుకు రైతన్నలకు అండగా రాకూడదా అని ప్రశ్నించారు. తమకు అడుగడుగున ఆంక్షలను విధుస్తున్నారని ఇది సరైనది కాదన్నారు. కొరతతో యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నదని, ప్రక్కదారి పడుతున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకోవాలని, ధరల స్థిరీకరణ తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని, తాటాకు చప్పుల్లకు భయపడే ప్రసక్తేలేదని, రైతుల కోసం ఎందాకైనా వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ శేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు పురుషోత్తమ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, మాజీ పి.ఎ.సి.ఎస్ ఛైర్మన్ రామసుబ్బా రెడ్డి, వైసీపీ నేతలు పద్మజ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ నేతలు, రైతు సంఘాల నేతలు, రైతులు పాల్గొన్నారు.

## తక్షణమే.. వేతనాలు పెంచాలి

**కర్నూలు సెప్టెంబర్ 09 ప్రభాతవార్త ప్రతినిధి :**
దేశవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, మినివర్కర్స్ కు తక్షణమే వేతనాలు పెంచాలి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఈరోజు ఉదయం 10 గంటలకు కర్నూలులో, భారీ పరిశ్రమల శాఖ మంత్రిభరత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితతో పాటు జిల్లా ప్రతినిధుల బృందం జాతీయ పిలుపులో భాగంగా కలవడం జరిగింది. టీజీ భరత్ జాతీయ స్థాయిలో 12 సంవత్సరాల నుండి గౌరవ వేతనాలు పెంచలేదని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రోజురోజుకు పని భారం పెంచుతున్నారని, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం పనిచేయలేమని, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అందరికీ వర్తింప చేయాలని, 5 జి మొబైల్స్ తక్షణమే ఇవ్వాలని, గ్రాజుడుటి లో తక్షణమే సవరణలు చేసి 1972 యాక్ట్ ప్రకారం ఆంధ్రప్రదేశ్లో చెల్లించాలని, అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన సరుకులు ప్రభుత్వమే చేర్చాలని, ప్రతినెల వేతనాలు బిల్లులు సక్రమంగా ఇవ్వాలని, ప్రధానమైన అంశాలను వివరించడం జరిగింది. మా సమస్యలన్నీ ప్రధానమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారమయ్యే విధంగా మీరు కృషి చేయాలని, మంత్రివర్యులకు తెలియజేయడం జరిగింది. ప్రధాన మంత్రి దృష్టికి తీసుకొని వెళ్తానని తెలియజేశారు. వారికి అసోసియేషన్ నుండి అభినందనలు తెలియజేశాము. మంత్రివర్యులను కలిసిన వారిలో, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎస్. మునెప్ప, ఎ ఐ టి యు సి సిటీ సెక్రటరీ చంద్రశేఖర్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి. కె . చౌడేశ్వరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మంజుల, పార్వతి, రత్నమ్మ లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలలో మహిళ గర్భవతులకు ఉచిత స్కానింగ్ సేవలు

: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభినయన్ కార్యక్రమం : సూపరిడెంట్ డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదానం : గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తప్పనిసరి : వైద్యాధికారులు సూచించిన మందులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించండి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో ప్రతినెల 9వతేదిన ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి మండలాల గర్భిణీ మహిళలకు, చెంచు గిరిజన గర్భవతులకు ఉచిత స్కానింగ్ సేవలు అందించడం జరుగుతుందని వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ రాయుడు తెలిపారు. మంగళవారం వైద్యశాలలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభినయన్ కార్యక్రమం క్రింద మహిళ గర్భతులకు అవగాహన కల్పించారు. అనంతరం మహిళలకు కావాల్సి న మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూపరిడెంట్ రాయుడు మాట్లాడుతూ గర్భిణీ మహిళలు ఆరోగ్య జాగ్రత్తలు కాపాడుకుంటూ పౌష్టికహారం తప్పని సరిగ్గా తీసుకోవాలన్నారు. స్కానింగ్ కేంద్రంలో తప్పని సరిగ్గా వైద్యుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఉచితంగా మూత్ర రక్త పరీక్షలు ప్రోటీన్ పౌడర్‌లు, ట్యానిక్, మందులు అందజేశారు. గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి రక్తహీనత , థైరాయిడ్, బిపి, షుగర్‌పై గర్భిణీలు అవగాహన కల్పించుకోవడంలో ముందుకు రావాలన్నారు. యోగ, మానశిక ఆనందం కలిగించే విదంగా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. డాక్టర్ చీరంజీవి మాట్లాడుతూ గర్భిణీలు ఎప్పుడు వైద్యాధికారులతో క్రమం తప్పకుండా ఆరోగ్య జాగ్రత్తలు సురక్షితంగా ఉండే విదంగా సేవలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. డాక్టర్ సౌకత్ మాట్లాడుతూ చిన్న పిల్లలు వ్యాదినిపుణులు ఎప్పుడు వైద్యసేవలో అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్న పిల్లల ఎదుగుదల కోసం అవసరమైన ప్రోటీన్ కార్బోహైడ్రేట్ విటమిన్‌తో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. క్షయవ్యాది లక్షణాలు ఉన్న వ్యక్తులను గమనించి చికిత్స చేయించుకోవాలని, లేని పక్షంలో గర్భిణీ మహిళలకు క్షయవ్యాది వచ్చే అవకాశం మెండుగా ఉందన్నారు. ప్రతినెల 9వతేదిన ప్రధాన మంత్రి మాతృత్వ కార్యక్రమం క్రింద ఉచిత స్కానింగ్



సేవలు అందించే విదంగా వైద్యాధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ అవకాశం గర్భిణీ మహిళలు సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలన్నారు. గర్భిణీ మహిళల ఉచిత ఆహరం టర్మినేట్ హంగర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు మేనేజర్ షేక్.హమీద్, వాలంటీర్సు సనా పర్వీన్, హేక్ రుక్సాన్, ఫారుక్, ఉస్మాన్, ఆజం, టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దిన్, వైద్యశాల ఏఎన్ఎంలు రాఘవకృష్ణ, మానస, ల్యాబ్ టెక్నిషియన్ ప్రసాద్, గర్భిణీ మహిళలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియా పంపిణి చేస్తాం

: వైసిపి నేతలకు సమాదానం చెప్పిన ఆర్‌డిఓ : రైతులకు కావాల్సి న యూరియాను అందించేందుకు అధికార యంత్రాంగం చొరవ : మంగళవారం జరిగిన వైసిపి అన్నదాత పోరు యాత్రపై అధికార భరోసా – ఆర్‌డిఓ నాగజ్యోతి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** రైతన్నలకు సకాలంలో యూరియా పంపిణి చేసే విదంగా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతి తెలిపారు. మంగళవారం ఆర్‌డిఓ కార్యాలయం ముందు అన్నదాత పోరుయాత్రపై తరలి వచ్చిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త సుధీర్ దారాలు ఇచ్చిన యూరియా బ్లాక్ మారె ?ట్ వినతి పత్రంపై వెంటనే ఆర్‌డిఓ స్పందించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి ఘణియా ఆధ్వ ర్యంలో రైతులకు జిల్లాలో కావాల్సి నంత యూరియా పంపిణి చేస్తున్నామని వైసిపి నేతలకు తెలి పారు. అన్నదాతలకు కూటమి పాలనలో ఎలాంటి కొరత లేకుండా సకాలంలో ఎరువులు, విత్తనాలు, పండించిన దాన్యంకు అధిక మద్దతు ధరలు కల్పించే విదంగా అధికార యంత్రాంగం చొరవ తీసుకు టుందని తెలిపారు. ఇచ్చిన వినతి పత్రాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తేమని ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి వైసిపి నేతలకు మీడియా సక్షమంలో భరోసా కల్పించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**నందికొట్కూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పని చేస్తున్న డాక్టర్.బి.పరిమళా దేవికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ కే.రంగముని ఆధ్వర్యంలో ఆమెకు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతు నిరతంరం విద్యార్థుల ఉజ్వల భవిషత్తు కోసం శ్రమించి వారు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు చూచి గురువుగా వారు పోందే అనందం జీవితాంతం గుర్తుంటుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలుకు అవార్డు రావడం హార్షణీయమన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత, అధ్యాపకులుచ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం..

**వెలుగోడు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**



కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, సామాన్యుల ప్రభుత్వం అని నంద్యాల జిల్లా బిజెపి ఉపాధ్యాక్షుడు ధూపాటి మురళీధర్ అన్నారు.మంగళవారం స్తానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు సలహాల సూచనల మేరకు నంద్యాల జిల్లాలో కనీసం 100 వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపిటీసి, జడ్పీటీసీ, ఎంపిపి, కార్పోరేటర్ మేయర్, మున్సిపల్ చైర్మన్ స్థానాలలో పోటీ చేసి వందకు వందశాతం గెలుపొందేలా ప్రణాళికలు సిద్దం చేసుకుంటామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం జెస్టీ స్లాబుల తగ్గింపులో దేశంలోని పేద మధ్య తరగతి రైతులకు ఆర్థిక భారం తగ్గి ఊరట లభించింధన్నారు దేశంలో 30 ఏళ్ళు బిజెపి ప్రభుత్వమే ఉంటుందని, ఇందుకు నిదర్శనం ఉపరాష్ట్రతి ఎన్నికలలో ఇండియా కూటమిలోని కొన్ని పక్షాలు బలపరచడమే మరి కొన్ని పక్షాలు దూరంగా ఉండటమేనన్నారు. దేశంలోని అన్ని వర్గాలు మోడీగా అండగా ఉన్నాయని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోతుల రాజశేఖర్‌రెడ్డి, బిజేవైఎం రాష్ట్ర నాయకులు నూలు నాగేశ్వర్‌రావు, ప్రతాప్ ఆచారి పాల్గొన్నారు.

## వాటర్ పైపులైన్‌కు మరమ్మత్తులు



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జమ్ములమడుగు జంక్షన్‌లో గత రెండురోజుల నుండి వాటర్ రావడం లేదని సర్పంచ్ శివకు తెలియజేయగా సర్పంచ్ శివరాముడు చర్య తీసుకుని ఎంపీడిఓ ఆఫీసు వద్ద గేట్ వాల్, పైపులు డ్యామేజ్‌కావడం వల్ల నీరు సరఫరా అగిపోయినట్లు గురి_ంచి సర్పంచ్ శివరాముడు స్వయంగా పైపులైన్‌కు మర మ్మత్తులు చేసి జమ్ములమడుగు జంక్షన్‌కు వాటర వదలినట్లు సర్పంచ్ శివరాముడు తెలియజేశారు.

## ఉద్యోగులుగా ఎంపికైన వారిని ఆదర్శంగా తీసుకోవాలి..

– పి.కోటకొండలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించిన రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి

– విద్యతోనే అభివృద్ధి సాధ్య పడుతుంది – రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి వైకుంఠం జ్యోతి


**దేవనకొండ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త ;**



మండలంలోని పి.కోటకొండ గ్రామంలో ఉద్యోగాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో నిరుద్యోగ యువత, విద్యార్థులు చదివి ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి వైకుంఠం జ్యోతి పిలుపునిచ్చారు. మండలంలోని పి.కోటకొండ గ్రామంలో 2025 మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 9 మందికి, 1 ఏపీఎస్పీ కానిస్టేబుల్‌ను మంగళవారం టీడీపీ నాయకులు ల్లేపల్లి రంగడు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర టీడీపీ మహిళా కార్యదర్శి వైకుంఠం జ్యోతి, మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, సీనియర్ టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప మాట్లాడుతూ పట్టుదలతో కష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ నాయకులు రామారావునాయుడు, రాజశేఖర్‌గౌడ్, లారీ కృష్ణమూర్తి, అక్షిత ఫౌండేషన్ ప్రతినిధి అంజిస్వామి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పనులపై ఆడిట్

**చిప్పగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**



ప్రస్తుత ఆర్థిక సంవత్సర కాలవ్యవధిలో గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై మంగళవారం జిల్లా జూనియర్ ఆడిట్ కరిముల్లా హుస్సేన్, జూనియర్ ఆడిట్ శ్రీకాంత్ వయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎం బుక్ రికార్డులను తనిఖీ చేశారు.జరిగిన పనులపై ఆయా కార్యదర్శిల కలిసి విచారించి తనిఖీ ఆడిట్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీ చేస్తున్నట్లు (ఆడిట్) తెలిపారు.

## విద్యుత్‌వైర్ తగిలి ఎద్దు మృతి



**పత్తికొండ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ యందు పత్తికొండ నుండి గుంతకల్లు ప్రధాన రహాదారి పాత మొలగవెల్లి కూడలి నందు మాల హాను మంతు అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుత్ వైర్ తగిలి మృతి చెందింధి. మంగళవారం రైతు వ్యవసాయ పనులు ముగించుకని తిరిగి ఇంటికి వస్తున్నప్పుడు అకస్మికంగా రైతు ఎండ్ల బండి గాడీ తప్పి పక్కనే ఉన్న 11 కె విధ్యుత్ వైర్లకు తగలడంతో ఎద్దు అక్కడిక్కడే మృతి చెందింధి. ఎద్దు మృతి చెందడంతో రైతు తీవ్రంగా దెబ్బతింటా దని కావున ప్రభుత్వం రైతు లక్ష రూపాయలు దాకా నష్టపోయాడని, కావున ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని హోసూరు గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు మధు, ఇతర ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## కర్నూల్ ఏ బీసీ క్వార్టర్స్ ఖాళీ విషయంలో.. టీజీ భరత్‌పై ఆరోపణలు తగదు..!

: కర్నూల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు , పార్టీ నాయకుల వెల్లడి

**కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**



కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు తో పాటు, బి క్యాంపులో ఉన్న క్వార్టర్లలో అనధికారి కంగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించడంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పాత్ర ఉందని కొంతమంది చేస్తున్న దుష్ప్ర చారం లో వాస్తవం లేదని తెలుగుదేశం పార్టీకి చెందిన కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, టిడిపి నాయకులు స్పష్టం చేశారు. కర్నూల్ నగరంలోని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 22వ వార్డు ఇంచార్జ్ ,న్యాయవాది శ్రీధర్, కార్పొరేటర్లు పద్మలత రెడ్డి ,క్రాంతి కుమార్ ,16వ వార్డు ఇన్చార్జి రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శ్రీధర్, పవన్ కుమార్, మారుతి శర్మ, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజు యాదవ్ తదితరులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరం రాజధానిగా ఉన్న సమయంలో కర్నూల్ లోని ఏ క్యాంపు, బి క్యాంపులో నిర్మించిన క్వార్టర్లలో కొంతమంది అనధికారికంగా నివసిస్తున్నారని తెలియజేశారు. వీరిని ఖాళీ చేయించాలని అధికారులు ఎంతో కాలంగా వారికి నోటీసులు జారీ చేసి కోరుతున్నారని తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, ఇక్కడ ఉన్న మురుగునీటి కాలువ వ్యవస్థ పూర్తిగా పాడైపోయిందని స్పష్టం చేశారు. ఏ క్యాంపు, బి క్యాంపు క్వార్టర్లలో అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని గత సంవత్సరం నవంబర్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు నోటీసులు జారీ చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో అక్కడ అనధికారికంగా నివాసం ఉంటున్న వారు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను కలిసి ఆరు నెలలు గడవు కోరారని తెలిపారు. వారి విజ్ఞప్తిని అర్థం చేసుకున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్ వారికి ఈ ఏడాది జూన్ నెలాఖరి వరకు గడువు ఇచ్చారని, ఆలోగా ఖాళీ చేయాలని సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలామంది అక్కడ అనధికారికంగా నివాసం ఉంటున్న వారు గృహాలను ఖాళీ చేసి వెళ్లిపోయారని తెలిపారు. జూన్ నెలాఖరి వరకు గడువు ఇచ్చినప్పటికీ ప్రస్తుతం సెప్టెంబర్ మాసంలో ఉన్నప్పటికీ అక్కడ అనధికారికంగా నివాసం ఉంటున్న వారు ఖాళీ చేయలేదని, ఈ నేపథ్యంలో అధికారులు జారీ చేసిన నోటీసులకు స్పందన లేకపోవడంతో వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ క్రమంలో కృష్ణ అనే వ్యక్తి ఏ క్యాంప్ తో పాటు బి క్యాంప్ లో ఉన్న క్వార్టర్లను ఖాళీ చేయించడంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పాత్ర ఉన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఈ ప్రాంతంలో 10 నుంచి 15 వరకు గృహాలను తీసుకొని అనధికారికంగా అద్దెకి ఇచ్చి ఆదాయం పొందుతున్న వారు అమాయకులను రెచ్చగొట్టి ఈ ఖాళీ చేసే ప్రక్రియకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను బాధ్యుడిని చేస్తూ అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ క్వార్టర్లలో నివాసం ఉంటున్న వారికి వారి కోరిన దానికంటే రెండు నెలలు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అధికంగా సమయం ఇచ్చిన విషయాన్ని కూడా మర్చిపోయి ఆయనపై నిందలు వేయడం ఎంత మాత్రం తగదని చెప్పారు. కేవలం ఏ క్యాంపు తో పాటు బి క్యాంప్ లో అధిక సంఖ్యలో క్వార్టర్ల ను ఆక్రమించుకొని వాటిని అక్రమంగా అద్దెకి ఇచ్చి ఆదాయం పొందుతున్న వారు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం చేశారు. కర్నూల్ నగరంలో టీజీవి కుటుంబం ఎప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడదని తెలియజేశారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలో ఇల్లు లేని వారు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, అలాగే స్థలాలు ఉన్నవారు ఇల్లు కట్టుకోవడానికి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని స్వయంగా విజ్ఞప్తి చేస్తున్నారని, అలాంటి వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అలాగే కర్నూల్ లో పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఎంతో కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రస్తుతం ఏ క్యాంపు తో పాటు బి క్యాంపులో క్వార్టర్లను ఖాళీ చేసిన సమయంలో అక్కడ అనధికారికంగా నివాసం ఉన్నవారి నుంచి ఒక్కొక్కరి నుంచి వెయ్యి రూపాయలు వసూలు చేస్తూ తాము తిరిగి వాటిని స్వాధీనం చేస్తామని కొంతమంది ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలియజేశారు. ఎప్పటికైనా నిజాయితీగా పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పై అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని స్పష్టం చేశారు.


## అంగన్వాడి కార్యకర్త ఆయాలకు దరఖాస్తు

**ఆదోని రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

ఆదోని నియోజకవర్గం లో ఒకటి అంగన్వాడి కార్యకర్త ఎనిమిది ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని సిడిపిఓ భార్గవి వెల్లేకు తెలిపారు. వారం విలేకరులతో మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం లోని జాలమంచి గ్రామంలో ఒకటి అంగన్వాడీ కార్యకర్త పోస్టు సెంటర్ టూలో ఓసి దరఖాస్తు ఉందని అలాగే ఆయాలు మధిర సెంటర్ టు లో ఓసి. ఆరెకల్ సెంటర్ 2లో బిసిడి. పెద్ద హరివాణంలో సెంటర్ 3 ఎస్సీ. నెట్టేకల్ సెంటర్ వన్ బి సి డి. పాండవగల్ బి సి ఏ. నిజాముద్దీన్ కాలనీ సెంటర్ టు బిసి ఈ. కార్వాన్ పేట దుల్సన్ బావి టు ఈడబ్ల్యూఎస్. లాలో పోస్టు ఖాళీగా ఉన్నాయని వీటికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు అంగన్వాడి కార్యకర్త కావాల్సిన అర్హతలు అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు అభ్యర్థి తప్పనిసరి పదవ తరగతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం చే గుర్తింపు పొందిన బోర్డు ద్వారా ఉత్తీర్ణలై ఉండాలి అభ్యర్థులు 1 7 25 నాటికి 21 సంవత్సరం నిండి 35 సంవత్సరాల లోపల ఉండాలని అలాగే అభ్యర్థులు తప్పనిసరిగా వివాహితులై ఉండాలని మరియు స్థానికులై ఉండవలెనని తెలిపారు. అంగన్వాడి ఆయ పోస్టులకు ఏడవ తరగతి ఉత్తరంలో ఉండవలెనని ఒకటి ఏడూ 2025 నాటికి 21 సంవత్సరం తై 35 సంవత్సరాల లోపల వయసు ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారులు సెప్టెంబర్ 9 నుంచి 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..

**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని హెచ్.డి.సి సభ్యులు రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి, అంబేద్కర్ లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు విలేకరుల తో మాట్లాడుతూ వైసిపి ఇంచార్జ్ బుట్టా తప్పుడు ప్రచారం మానుకోవాలని పరికరాలు సరిగ్గా లేవని, సిబ్బంది లేరని,ఆసుపత్రిలో ఎక్స్ రే లేదని, మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వంద పడకల ఆసుపత్రిలో డెలివరీలో నెంబర్ వన్ లో ఉందని, వైద్యులు, నర్సులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఇంకా కొన్ని పరికరాలు పాత ఆసుపత్రిలో ఉన్నాయి, వాటిని త్వరలో కొత్త వైద్యశాలలోకి మార్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తెదేపా ధ్యేయమని వారన్నారు.

## యూరియా పై రైతుల ఆందోళన చెందొద్దు !

: మండల వ్యవసాయ అధికారి సుచరిత



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** యూరియా పై రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్ని రైతు సేవా కేంద్రాల దగ్గర యూరియాను అందుబాటులో ఉంచుతామని యూరియా కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాల వెళ్లి తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సుచరిత అన్నారు. మంగళవారం మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో రైతు సేవ కేంద్రం దగ్గర రైతులకు సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప టిడిపి నాయకులు వీరేష్ గౌడ్ తో కలిసి ఏవో యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రైతు సేవ కేంద్రాల దగ్గర రైతులకు యూరియాను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు యూరియా కావలసిన రైతులు తమ పాస్ బుక్ తీసుకెళ్లి ఎమ్మార్పీ ధరలకే తీసుకోవాలన్నారు అలాగే రైతులు ఎరువులు విత్తనాలు మందులు బయట మార్కెట్లో అవసరానికి మించి కొనుగోలు చేయకుండా వ్యవసాయ సిబ్బంది సూచించిన ఎరువులు విత్తనాలను తీసుకోవాలన్నారు. ఫర్టి లైజర్ షాపులు ఎరువులు విత్తనాలు మందులను అధిక రేట్లు అమ్మితే తనకు ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు గోడౌన్లో యూరియాను అధిక మొత్తంలో నిల్వ చేసి కొరత సృష్టిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవుని హెచ్చరించారు. బజారి టిడిపి నాయకులు నరసింహులు లంబు హనుమంతు చంద్ర నాగప్ప తదితరులు పాల్గొన్నారు .

## వాహనాలను అజాగ్రత్తగా నడిపితే చర్యలు తప్పవు..!

: రెండు స్కూటర్లు ఢీ మహిళా మృతి : ఎస్సై నిరంజన్ రెడ్డి

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**



వాహనాలను ప్రజాగ్రతగా ఇష్టమసారంగా నడిపితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై నిరంజన్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రమైన పెద్దకడబూరు సమీపంలో ఆదోనికి వెళ్లే రహదారిపై రెండు స్కూటర్లు ఢీకొని మహిళా మృతి చెందిందని వగరూరు గ్రామానికి చెందిన ఖాదర్ బాషా అనే వ్యక్తి తన తల్లి హసీనాతో కలిసి ఆదోని నుండి మోటార్ సైకిల్ పై వేగంగా జాగ్రత్తగా వస్తూ పెద్దకడబూరు నుండి చిన్నకడబూరు వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో చిన్నకడబూరు గ్రామానికి చెందిన కల్లు బోయ హనుమయ్య కు రక్త గాయాలయ్యాయని , అలాగే వగరరూరు గ్రామానికి చెందిన హసీనా అనే మహిళలకు తీవ్రత గాయాలై కోలుకోలేక మృతి చెందినట్లు ఆయన తెలిపారు చిన్నకడబూరు బోయ హనుమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు వాహనాలను అజాగ్రత్తగా నడిపితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## మున్సిపల్ అధికారులు మా గోడు పట్టించుకోండి

: మున్సిపల్ కాంట్రాక్టర్స్ ఆవేద



**నఎమ్మిగనూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ లో మున్సిపల్ కాంట్రాక్టర్స్ చేసిన పనులకు బిల్లులు అధికారులు చేయడంలేదని పత్రిక ప్రకటనలో కాంట్రాకర్స్ తెలిపారు. ఈ సందర్బంగా వారు తెలుపుతూ గత ప్రభుత్వంలో చేసిన పను లుకు బిల్లులు చేయలేదని కూటమి ప్రభుత్వం వచ్చినా కూడా మా సమస్యలు తీరడం లేదని పెద్ద. చిన్న కాంట్రాక్టర్స్ దాదాపు 20 మంది వరకు ఉన్నాము అని చేసిన పనులుకు బిల్లులు రాలేదని కూటమి ప్రభుత్వంలో కూడా సీఎం ఎఫ్ఎస్ ని రద్దు చేసి పోర్టల్ నందు నమోదు చేయాలని ప్రభుత్వం జీవో ఇచ్చింది మరి కొత్త నిబంధనలతో మా యొక్క బిల్లు నీది పోర్టల్ నందు నమోదు చేయించుకున్నట్టుగా చాలా ఇబ్బంది పడుతున్నారు ఇప్పటివరకు బిల్లులు రాలేక ఆర్థికంగా మాం సికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఎన్నిసార్లు అధికారులు విన్నపాలను తెలియచేసిన త్వరలో విడుదల చేస్తామని అంటున్నారాని కానీ చేయడంలేదన్నారు. ఇప్పటివరకు దాదాపుగా రూ 5 కోట్ల మేర బిల్లులు వెంటనే విడుదల చేసి పెండింగ్ లో ఉన్న పనులను కూడా వేగాంతంగా చేసే విధంగా మాకు సహకరించవలసినదిగా అధికారులు కోరుతున్నాము. మున్సిపల్ కమిషనర్‌కు వినిత పత్రాన్ని కాంట్రాక్టర్స్ అందజేశారు. సత్యనారాయణ రెడ్డి. తిమ్మరాజు. రామలింగప్ప. బుడుగే నాగరాజు. మద్దిలేటి. నాగరాజు. వి బీమన్నా. వీరేష్ లు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## కర్నూల్ కేఎంసి విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా మెడల్స్

**కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**




కర్నూల్ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు యన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ స్నాత కోత్సవం లో అ కె.యం.సి యం.బి.బి.యస్ విద్యార్థులు.. ఎన్టీఆర్ ఎన్టీఆర్ హెల్త్ యూని వర్సిటీ మంగళవారం విజయవాడ యందలి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించిన 27 28 వార్షిక స్థాతకోత్సవంలో కర్నూల్ మెడికల్ కాలేజీ కి చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వైస్ ఛాన్స్ లర్ డా. చంద్ర శేఖర్, ముఖ్య అతిథి నేషనల్ హార్ట్ ఇన్స్టిట్యూషన్ న్యూఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చీఫ్ కార్డియాలజిస్ట్ డా ఓ.పి యాదవ చేతుల మీదగా మెడల్స్ మరియు సర్టిఫికేషన్ అందుకోవడం జరిగింది. 2023 ఎంబిబిఎస్ చివరి సంవ త్సరం పరీక్షల్లో డా. పెరిగెళ్ళ నమ్రత, డా.కావూరి హైమావతి, డా.కావూరి చలపతి రావ్ లు రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనపరిచి మెడల్స్ సాధించడం జరిగింది. డా. నమ్రత కే.యం.సి వైస్ ప్రిన్సిపల్ జనరల్ సర్జరీ విభాగాధిపతి డా.హరి చరణ్, ఆప్తల్మాలజి ప్రొఫెసర్ డా.నివేదిత దంపతుల కుమార్తె తను ప్రస్తుతం ఏయిమ్స్ న్యూఢిల్లీ యందు యండి పిడియాట్రిక్ చదువుతు న్నది. కర్నూల్ మెడికల్ కాలేజీ ఫైనల్ ఎంబిబిఎస్ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచి అతిథుల చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్స్ అందుకోవడం పట్ల అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కే చిట్టి నరసమ్మ హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీలకు సంక్షేమపథకాలు కొనసాగించాలి

: సిఐటియు

**రుద్రవరం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోనికి వస్తే అన్ని రకాల సంక్షేమపథకాలు అములచేస్తామని, వేతనాలు పెంచుతామని చెప్పి వేతనాలు పెంచకపోగా అంగన్‌వాడీలకు గతంలో వచ్చే సంక్షేమ పథకాల న్నింటిని అమలు చేయకుండ నిలిపివేయడం అన్యాయమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, జిల్లా కార్యదర్శి తాళ్లశ్రీనివాసులు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.రామచంద్రుడు అన్నారు. వారు మంగళవారం రుద్రవరంలో విలేకరులతో మాట్లాడుతూ వారికి సంక్షేమపథకాలు అమలు కాకుండ చూడటం అన్యాయమన్నారు. రేషన్‌కార్డుకు వెళ్తే మీరు ప్రభుత్వ ఉద్యోగి కదా రేషన్‌కార్డు లేదంటున్నారన్నారు. తల్లికివందనం పథకానికి దరఖాస్తు చేస్తే మీరు అర్హులు కాదు అంటున్నారన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చే జీతం రూ.11,500సెక్టార్ మీటింగులకు, విసిట్లకు అనేక రిపోర్టుల జిరాక్స్‌లకు ఖర్చు చేసే పరిస్థితి ఉందన్నారు. పైగా రూ.11,500 జీతంఇచ్చి నువ్వు ప్రభుత్వ ఉద్యోగి అనడం సబబుకాదన్నారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు కానేకాదు ముమ్మాటికి అంగన్‌వాడీలు గౌరవవేతనం తీసుకునే కార్మికులు మాత్రమే అని ప్రభుత్వం చెబుతున్నదన్నారు. సంక్షేమపథకాల విషయానికొస్తే మీరు ప్రభుత్వ ఉద్యోగులని నెట్టివేయడం సరైనది కాదన్నారు. కూటమిప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం అన్ని సంక్షేమపథకాలకు అంగన్‌వాడీ వర్కర్లు ఆయాలకు వర్తింపజేయాలన్నారు. జీతం పెంచుతామని చెప్పిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. లేనిపక్షంలో రానున్న నవంబరు, డిసెంబరు మాసాల్లో అంచెలంచెలుగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

## నూతనసాగువల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు

**చాగలమర్రి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**



నూతన సాగుబడుల వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శెట్టివీడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఎరువుల వాడకం వలన ఆరోగ్యం కాపాడు కోవడమే కాకుండ భూమిలో పోషకాలు స్థిరీకరించకుండ మొక్కకు అందేలా చేస్తాయన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అధికంగా నత్రజని, భాస్వరం ఎరువులు వాడటంవల్ల మొక్కకు సరైన పోషకాలు అందక భూమిలో స్థిరీకరించబడి లవణశాతం పెరిగి భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. ప్రత్యామ్నాయ పద్దతుల ద్వారా నానో యూరియా, నానో డిఏపి వాడకం వల్ల సరైన పోషకాలు అధిక మోతాదులో అందుతాయన్నారు. ఫలితంగా చీడపీడలు తక్కువగా ఆశించడమే కాకుండ తక్కువ పెట్టుబడితో రైతుకు లాభం చేకూర్చే విధంగా ఆశించిన దిగుబడి వస్తుందన్నారు. నేటి ఆధునిక కాలంలో పరిస్థితులకు అనుగుణంగా నూతన సాగు పద్దతులు పాటించడం అనివార్యం, లాభదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఉల్లికి క్వింటాలకు రూ.3వేల ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**: ప్రభుత్వం రూ.1200 మద్దతు ధర చేయడంతో ఆందోళన చెందుతున్న ఉల్లిరైతులు..**
**: సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బోయ మునిస్వామి**



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటాలకు రూ.3వేలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం చేస్తామని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బోయ మునిస్వామి హెచ్చరించారు. ఆలూరు మండలం పెద్ద హోతూరు వద్ద ఉల్లి సాగుచేసిన పొలాలను ఆయన మంగళవారం సందర్శించారు. అనంతరం బోయ మునిస్వామి మాట్లాడుతూ ఎపిలో ఉల్లిసాగుచేసే జిల్లాలో కర్నూలు ప్రధాన మైనదన్నారు. కర్నూలు జిల్లాలో సుమారు వేల ఎకరాల ఉల్లిసాగుచేసినట్లు ప్రాథమిక సమాచారముందన్నారు. ఉల్లి ధర ఎప్పుడు లేని విధంగా పూర్తి పడిపోయిందన్నారు. క్వింటాలుకు రూ.1000 రావడం లేదన్నారు. ప్రభుత్వం రూ.1200 ప్రకటించి కొనుగోలు చేస్తామని అంటున్నదన్నారు. రూ. 1200కు అమ్మితే కనీసం పెట్టుబడులు దక్కవన్నారు. ఉల్లి ఎకరం సాగుచేయడానికి సేద్యం, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయకూలీలు, వ్యవసాయమూలధనంతో పాటు నాలుగునెలలు ఇంటిల్లిపాది కంటిరెప్పలా పంటను కాపాడుకోవాలన్నారు చీడలు, తెగులు, వైరస్‌లు వాతావరణ ప్రభావాలను అన్నింటిని అధిగమించి పంటదిగుబడి చేతికి వచ్చేదాకా ఎకరాకు దాదాపు రూ.80వేల దాకా వ్యయమవుతుందన్నారు. ఒక ఎకరాకు 70క్వింటాళ్లు దిగుబడి వచ్చినా ప్రభుత్వం ప్రకటించిన రూ.1200 అమ్మితే కనీసం పెట్టుబడులు కూడ రావన్నారు. ధర వచ్చేదాకా నిల్వ చేయడానికి కావలసినన శీతల గిడ్డంగులు ప్రభుత్వం ఏర్పాటుచేయలేదన్నారు. మరో వైపు మార్కెట్ ధరలు అధికంగా ఉన్నాయన్నారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు వినియోగదారులకు మధ్య ధరల వ్యత్యాసం నివారించేందుకు చీకటి మార్కెట్ల నివారణకు రైతులు నష్టపోకుండ ఉండేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికి ఆచరణ లేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవడం, ప్రభుత్వాలు తగినంత మద్దతు ధర కల్పించకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్ట పోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే దీన స్థితికి ప్రభుత్వాలు తీసుకువస్తున్నాయని విమర్శించారు. ఉల్లిరైతులను ఆదుకోవడం కోసం డా.ఎంఎస్.స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీసం మద్దతు ధర క్వింటాలుకు రూ.3వేలు కేటాయించి ప్రభుత్వమే కొనుగోలు చేస రైతులను ఆదుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో రైతులు చేయబోయే ఆందోళనలకు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఎపి రైతు రంజన్, ఉచరప్ప, నాగరాజు, శేఖన్న, మస్తాన్, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**– ఆలూరు ఐసీడీఎస్ సీడీపీఓ కె.నరసమ్మ**

**ఆలూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త ;** ఆలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకై అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలూరు ఐసీడీఎస్ సీడీపీఓ కె.నరసమ్మ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పత్తికొండ డివిజన్ పరిధిలోని చిప్పగిరి మండలంలోని ఏరూరు అంగన్‌వాడీ కేంద్రంలో ఒక ఆయా పోస్టు బీసీ–ఈకి కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఆదోని డివిజన్ పరిధిలోని హొళగుంద మండలంలోని బి.జి.హళ్లిలో అంగనన్ఆడీ కార్యకర్త–1 బీసీ–ఈకి కేటాయించారని, కోగిలతోట అంగన్‌వాడీ ఆయా పోస్టు బీసీ–బీకి, నెరణికి–2 ఆయా పోస్టులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌కు కేటాయించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు అభ్యర్థికి తప్పనిసరిగా 10వ తరగతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అంగన్‌వాడీ పోస్టులకు అభ్యర్థి తప్పనిసరిగా 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థినులు 01-07-2025 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల వయస్సు లోపు వారై ఉండాలన్నారు. అభ్యర్థినులు తప్పనిసరిగా వివాహితులై, స్థానికంగా నివసిస్తూ ఉండాలన్నారు. నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థి నియామకం విద్యార్హత, నేటివిటీ సర్టిఫికెట్ యొక్క వాస్తవికత ఫలితాన్ని బట్టి ఉంటుందన్నారు. పుట్టిన తేదీ, వయస్సు ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, విద్యా అర్హత ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్‌సీ మార్క్ లిస్ట్, టీసీ, ఎస్ఎస్‌సీ లోపు చదివినవారు 7వ తరగతి మార్క్ లిస్ట్, టీసీ జతపరచాలన్నారు. వితంతువు అయినచో భర్త మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు. వికలాంగులు అయ్యి ఉంటే పీహెచ్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. వితంతువు అయ్యి 18 సంవత్సరాల పిల్లలు న్నట్లయితే వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్ కార్డు దరఖాస్తు పత్రానికి జిరాక్స్ కాపీలను సెల్ఫ్ అటెస్టేషన్ చేసి ఈనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఆలూరులోని సీడీపీఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## స్మశానవాటిక స్థల సమస్యను పరిష్కరించాలి

**: టిడిపి మండల కార్యదర్శి రామనాథరెడ్డి**



**రుద్రవరం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** మండలపరిధిలోని పేరూరు గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక స్థల సమస్యను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించానలి టిడిపి మండల కార్యదర్శి రామనాథ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్ని మతాలకు సంబంధించి స్మశానవాటికలు, ఏటిగట్టు, వంకలు వాగులు ఉన్న చోట ఏర్పాటుచేయడం వల్ల వర్షాకాలంలో ఎవరైనా చనిపోయిన సమయంలో నీరు ప్రవహిస్తూ ఉండటంతో దహనసంస్కారాలు నిర్వహించుకోవడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరూరు గ్రామంలో హిందూస్మశాన వాటిక ఉన్న ప్రాంతంలో బ్రిడ్జినిర్మాణ పనులు చేపట్టారన్నారు. సంబంధిత కాంట్రాక్టరు అక్కడ బ్రిడ్జి నిర్మాణానికి మట్టిని ఉపయోగించుకోవడంతో స్మశానవాటికకు ఏర్పాటుచేసిన స్థలంలో గుంతలు పడ్డాయన్నారు. దీంతో దహనసంస్కారాలు నిర్వహించడానికి ఇబ్బందిగా మారిందన్నారు. ఈ సమస్యను బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టరుకు చెప్పినప్పటికి వారు ఇంతవరకు ఎటువంటి పనులు చేపట్టలేదన్నారు. స్మశానవాటిక సమస్యను ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లామని త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టిన కాంట్రాక్టరు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## కారుణ్య నియామకాలు సత్వరమే చేపట్టుటకు హామీ



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః** జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తు మరణించిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల కుటుంబాలు సుమారు 86 మంది కారుణ్య నియామకాల కోసం ధరఖాస్తు చేసుకోగా ఇటీవల సుమారు 36 మందికి జూనియర్ సహాయకులుగా కారుణ్య నియామకాలు చేపట్టినందుకు పశ్చిమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టీకే జనార్ధన్, ఉపాధ్యాయ వాణణ సంపాదకులు గాజుల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అజాం బేగ్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆనందం వ్యక్తపరిచారు. పలు విద్యారంగ, ఉపాధ్యాయరంగ సమస్యలను కలెక్టర్‌కు ప్రాతినిధ్యం చేశారు. కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్నవారు 50 మంది ఉన్నారని ఐదు సంవత్సరాల నుండి ఉద్యోగం లేక ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతూ వారి పిల్లల చదువులు వివాహాలు అర్థాంతరంగా అగిపోయే ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అర్హతలు సడలించి మేనేజ్మెంట్తో సంబంధం లేకుండా కారుణ్య నియామకాలు సత్వరమే చేపట్టాలని కోరగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఇప్పటివరకు ఏర్పడి ఖాళీలకు కారుణ్య నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. కెజిబివి పాఠశాలల్లో, మోడల్‌స్కూల్స్ లో, సోషల్ వేల్ఫేర్ పాఠశాలల్లో గురుకుల పాఠశాలల్లో బాలికలకు సీట్లు పెంచాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తు వలసలు వెళ్లె వారి పిల్లల కోసం తగిన ఏర్పాట్లు చేస్తామని హామి ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్ని కష్టాలే




**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నంద్యాలలో వైయస్సార్సీపి నాయకులు ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు పేరుతో ప్రభుత్వ గెస్ట్‌హౌస్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ ఇషాక్‌బాష,వవైకాపా జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,మాజీ ఎం.పి.పోచా బ్రహ్మానందరెడ్డి.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి,ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతు రైతులకు యూరియా అంధించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం అన్నదాతలను కష్టాల్లోకి నెట్టిందన్నారు. చంద్రబాబునాయుడు మోసాలతో పాలన చేస్తున్నాడని, ఆయనకు దోచుకోవడం దాచుకోవడం తప్ప మరేది తెలియదని, ఉల్లి రైతులు కూడా గిట్టుభాటు ధరలేక నష్టపోతున్నారని, రైతులు ఎదుర్కోంటున్న సమస్యలపై వైకాపా ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. నంద్యాల వైకాపా జిల్లా ఉపాధ్యాక్షుడు అమీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, బుడ్డాశేషారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను.. ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలి..



**ఆదోనిలీగల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త;** ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని, పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు టి.వీరేష్, కల్లుబావిరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండు సర్కిల్‌లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ వైద్య కళాశాలలను ప్రజలకు సరైన వైద్యం విద్యార్థులకు సరైన విద్య అందుతుందనే ఉద్దేశ్యంతోనే గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు, ప్రజలకు అన్యాయం చేస్తూ పీపీపీ పద్ధతిలో కొనసాగిస్తామని కేబినేట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐవైఎఫ్, డీహెచ్‌పీఎస్, ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, గంగన్న, అంజిత్‌గౌడ్, రామకృష్ణ, ప్రేమ్, రాము, దావీదు, హుసేన్, రాము పాల్గొన్నారు.

## నానో యూరియాను సద్వినియోగం చేసుకోవాలి



**పత్తికొండ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రైతులు నానో యూరియాను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పుంజుకోవచ్చునని జిల్లా వనరుల కేంద్రం కర్నూలు వ్యవసాయ అధికారి ఎం.వెంకటరంగారెడ్డి తెలిపారు. మంగవారం మండల పరిధిలోని హోసూరు గ్రామంఒ రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు గ్రామాలలో రైతులు యూరియా కొరకు రైతులు తీవ్రంగా ఆంధోళన చెందుతున్నారని కానీ వారు నానో యూరియాను వాడకం వలన పంటలపై పిచికారి చేసుకోవడం వలన మొక్కలకి త్వరగా అందుతుంది. సరైన మోతాదు మొక్కలకి అందగా అధికంగా యూరియాను రైతులు పంట పొలాలకు చల్లుతున్నారు, దీనిని నివారించుటకు కోసం నానో యూరియా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఏ.వెంకటరాముడు, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనాథ్, రైతు సేవా కేంద్ర సిబ్బంది మునిస్వామి, రైతులు పాల్గొన్నారు.

## యోగానుష్ఠానం వల్ల జీవన్ముక్తి లభిస్తుంది

**– కీర్తిరాజదాస్ ఇస్కాన్ ధర్మ ప్రచారకులు – ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



**జూపాడుబంగ్లా, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** యోగానుష్ఠానం వల్ల ఆత్మసాక్షాత్కారంతో పాటు జీవన్ముక్తి లభిస్తుందని అప్పుడే మానవజన్మకు సార్థకత చేకూరుతుందని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాసు అన్నారు. మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం గ్రామంలోని రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఇందులో భాంగా మొదటి రోజు శ్రీమద్రామాయణంపై ధార్మిక ప్రవచనం చేశారు. అనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భగంఆ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహాకులు డాక్టర్.మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతు ధార్మిక వ్యాప్తిలో భాగంగా ఐదు రోజుల పాటు శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజనమండలిచే భజన కార్యక్రమాల, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం ధర్మకర్త పొలిమేర హానుమంతరావు, ధర్మప్రచార మండలి సభ్యులలు పి.రామచంద్రుడు, ఎ.శివశంకర్‌రెడ్డి, మాకం కుమారస్వామి, విశ్వనాథం, నారాయణ, కృషష్ణ్య, గానుగ శశంకరయ్య, రామేశ్వరరెడ్డి, బాలమ్మ,, పార్వతిదేవి, మల్లికాదేవి, రోశమ్మ, సుంకులమ్మ పాల్గొన్నారు.

## అనంత ఇన్స్టిట్యూషన్స్‌లోని మెగా డిఎస్సీ విజేతలకు సన్మానం



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత ఎడు య్కేషన్ ఇన్స్టి ట్యూషన్స్‌లో టి టి సి, డిగ్రీ అభ్యసించిన 15 మంది విద్యార్థులు 2025 మెగా డిఎస్సీలో ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగాలు సాధించారు. మంగళవారం అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామసుబ్బారెడ్డి, చైర్ పర్సన్ అనంత విజయలక్ష్మిలు తమ కళాశాలలో 2025 డిఎస్సీలో ఉద్యోగాలు సాధించిన వారిని ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ అనంత ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ స్థాపించిన అనతికాలంలోనే 15 మంది ఒకేసారి ఉద్యోగాలు సాధించడం మాకెంతో గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఈ విజయాలు సాధ్యమని వారు తెలిపారు. కందుకూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ విజయాలు అనంత ఇన్స్టిట్యూషన్‌కు మాత్రమే కాదని జిల్లాకే గర్వకారణమన్నారు. అనంత ఇన్స్టిట్యూషన్స్ లెక్చరర్‌లు డిఎస్సీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి..

**– మహిళలు ఆర్థికంగా రాణించాలి – మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప – అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషను పంపిణీ**



**దేవనకొండ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త;** అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని నెల్లిబండ గ్రామానికి చెందిన మహిళలకు 50 శాతం సబ్సిడీతో సుమారు 70 కుట్టు మిషన్లను మంగళవారం పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప మాట్లాడుతూ కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఆర్థికంగా జీవనోపాధి పొందాలన్నారు. కుట్టు మిషన్లను సబ్సిడీ కింద ఇవ్వడంతో పాటు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం కూడా ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న అక్షిత చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు, ప్రాజెక్టు డైరెక్టర్ మహేష్, టీడీపీ నాయకులు మల్లికార్జునగౌడ్, రామారావునాయుడు, రాజశేఖర్‌గౌడ్, మల్లిపల్లి రంగడు, రాజగోపాల్‌గౌడ్, సుంకన్న పాల్గొన్నారు.

## మినీ నీటిట్యాంక్ పైపులైన్‌ను పునరుద్ధరించిన తెదేపా నాయకులు

**– స్వంత నిధులతో పైపులైన్ ఏర్పాటుకు కృషి చేసిన టిఇ.బలరాంగౌడ్‌తో బొమ్మన రమాకాంత్‌రెడ్డి**



**వెల్దుర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని 2వ వార్డులో నెలకొన్న సమస్యలపై తెదేపా మండల కన్వీనర్ టి.ఇ.బలరాంగౌడ్,వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి స్పందించారు.ఆ వార్డును వారు మంగళవారం సంద ర్శించి అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.వారు తమ కాలనీలో ఉన్న మినీ నీటి ట్యాంక్ పైపులైన్ శిథిలావస్థకు చేరు కుందని తెలపగా వారు స్వంత నిధులతో పైపులైన్‌ను ఏర్పాటుచేయించారు.శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంక్‌ను సైతం మరమ్మత్తులు చేయిస్తామని వారు హామీ ఇచ్చారు.సచివాలయం 2 ఆవరణలో చెత్తా చెదారంతో నిండి పిచ్చిమొక్కలు, కంపచెట్లు ఉండడంతో విషపురుగులు వస్తున్నాయని,ఆకతాయిలు మద్యం తాగి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారని సచివాలయం సిబ్బంది వారి దృష్టికి తీసుకుపోగా సమస్య పరిష్కారిస్తామన్నారు. ప్రజలకు అవసరమైన మౌలికవసతులు కల్పించేందుకు పత్తికొండ నియో జకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకుపోయి అభివృద్ధి పనులను త్వరలోనే చేపడతామన్నారు.

## సమస్యలను పరిష్కరించండి

**ఉయ్యలవాడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః**

ఉయ్యలవాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో ఎన్నో సంవత్సరాలు మసీదు లేక ముస్లీం సోదరులు, దూదేకుల కులస్థులు నమాజ్ చేసుకోవడానికి సరైన చోటు లేక చాల ఇబ్బందులు పడుతున్నారు. కానీ గ్రామపెద్దలు వారుపడుతున్న బాధలను చూసి వారికి ఒక స్థలం చూపించి అందులో మసీదు నిర్మించుకోండి అని చెప్పడంతో ఆ స్థలంలో మసీదు నిర్మించుకోవడానికి మంగళవారం భూమిపూజ చేయడం కోసం మతపెద్దలు అక్కడికి రావడం జరిగింది. కానీ పనుల నిర్మాణం జరగకూడదని అక్కడికి గ్రామంలో ఉండే వేములపాటి రమణారెడ్డి, పురుశోత్తమ్‌రెడ్డి, శ్రీనివాసులు వచ్చి అడ్డుకోవడం జరిగింది. ఈసమస్యను త్వరగా పరిష్కరించి మసీదు నిర్మాణం జరిగేలా చూడాలని ముస్లీం మతపెద్దలు అందరు కలిసి తహశీల్దార్ ప్రసాద్‌బాబుకు వినతిపత్రం అందజేశారు.

## ఈనెల 11న మండల సర్వసభ్యసమావేశం

**: ఇంచార్జి ఎంపిడిఓ సుబ్రమణ్యం**



**రుద్రవరం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** ఈనెల 11న మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ సుబ్రమణ్యంతెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 11న ఉదయం ఎంపిపి బాలస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని ఎంపిటిసిలు,జెడ్‌పిటిసి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలన్నారు. ఆయాశాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## నంద్యాలలో భార్యను హత్యచేసిన భర్త

**నంద్యాల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :**



నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో మంగళవారం దారుణం చోటు చేసుకుంది. పట్టణంలో పౌరోహిత్యం చేసి జీవనం సాగిస్తున్న సాయినాథ్ శర్మ కట్టుకున్న భార్య శిరీషను కత్తితో గొంతు కోసి హత్య చేశారు. భార్య శిరీష పెద్ద మొత్తంలో అప్పులు చేయడంతో ఇద్దరు పరస్పరం గొడవపడ్డారు. ఇందులో భాగంగా క్షణికావేశంలో హత్య చేశారు. అనంతరం టుటౌన్ పోలీస్‌స్టేషన్లో శర్మ లొంగిపోయినట్లు తెలిసింది.

## ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత పోరు

**మంత్రాలయం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**



వైసీపీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీంరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు. కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేశారు. రైతులతో కలిసి ధర్నాగా వెళ్లి సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. రైతులకు సకాలంలో ఎరువులు ఇవ్వాలని, పంటలబీమా నగదు మంజూరు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రదీప్‌రెడ్డి కోరారు.

## పాఠశాలకు బీరువా,రాక్స్ విరాళం

**చాగలమర్రి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**



పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు మండల పిఆర్‌టియు నాయకుల ఆధ్వర్యంలో బీరువా, రాక్స్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని ఉన్నతపాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా కంకణం కట్టుకున్న చాగలమర్రి పిఆర్‌టియు రెండవవిడతలో భాగంగా మద్దూరు ఉన్నతపాఠశాలకు రూ.12వేలు విలువచేసే బీరువా, చిన్నవంగలి ఉన్నతపాఠశాలకు రూ.10వేలు విలువ చేసే బీరువా, చాగలమర్రి బాలుర ఉన్నతపాఠశాలకు రూ.11,750 విలువచేసే ఐదు ఆల్మారా రాక్స్, చాగలమర్రి బాలికోన్నత పాఠశాలకు రూ.9,400 విలువచేసే నాలుగు ర్యాక్స్, గొడిగనూరు ఉన్నతపాఠశాలకు రూ.4,500 విలువచేసే రెండు రాక్స్‌తో కలిపి మొత్తం రూ.50వేల విలువల వస్తువులు పిఆర్‌టియు మండల శాఖ తరపున అందజేసినట్లు పిఆర్‌టియురాష్ట్ర కౌన్సిలర్ బి.రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి.మౌలాలి, జిల్లా నాయకులు నారాయణమూర్తి, రవిప్రకాష్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, షరీఫ్, మండల నాయకులు దస్తగిరి, శివరామక్రిష్ణ, సురేష్‌బాబు, శ్రీనివాసులు, మోహన్‌రాజు, బాబురాజ్‌కుమార్, ఉపాధ్యాయిని ఉపాధాయులు సుబ్బయ్య, రత్నకుమారి, దిల్షాద్‌బేగం, సుధాకుమారి, తెహరాబేగం పాల్గొన్నారు. మద్దూరు ఉన్నతపాఠశాల ప్రదానోపాధ్యాయులు మహబుబ్‌బాష, సుధాకర్‌గుప్తా, జీవయ్య, శివలక్ష్మి, చాగలమర్రి పిఆర్‌టియు మండలశాఖను అభినందించారు.

## కాణిపాకం వినాయకుడికి పట్టువస్త్రాలు

**మహానంది, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకుడికి మహానంది దేవస్థానం నుండి పట్టువస్త్రాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధుల ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్ శర్మ, పరిచారకులు ధర్మతేజ, రఘు వేదమంత్రోచ్ఛరణ మధ్య పట్టువస్త్రాలు అందజేశారు. ముందుగా వీరికి కాణిపాకం ఈవో పెంచల కిశోర్, వేదపండితులు స్వాగతం పలికారు. శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వరస్వామి వారి తరుపున పట్టువస్త్రాలు సమర్పించారు. సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, నాగభూషణం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, లోకేష్ పాల్గొన్నారు.

## వెస్ట్‌జోన్ ప్రీరిపబ్లిక్ డే పెరేడ్ ఎంపికల్లో రాయలసీమ యూనివర్శిటి విద్యార్థుల ప్రతిభ



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః** వెస్ట్‌జోన్ ప్రీరిపబ్లిక్ డే పెరేడ్ ఎంపికల్లో రాయలసీమ యూనివర్శిటి విద్యార్థులు ప్రతిభ చూపాలని వర్శిటి రెక్టార్ ఆచార్య టికె నాయక్ ఆకాంక్షించారు. యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో వర్శిటి ప్లే గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన ప్రీరిపబ్లిక్ డే పెరేడ్ ఎంపికలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈసారి కూడ రిపబ్లిక్ డే పెరేడ్‌లో రాయలసీమ యూనివర్శిటి ప్రాతినిధ్యం ఉండాలని అభిలషించారు. యూనివర్శిటితో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు కూడ ఈఎంపికలో భాగస్వాములు కావడం సంతోషకరమని వర్శిటి రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ హార్షం వ్యక్తం చేశారు. ఎంపిక పోటీల్లో పాల్గొంటున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల రీజినల్ డైరెక్టర్ డా.ఎం రామకృష్ణ దిశా నిర్దేశం చేశారు. యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.పి నాగరాజు, ప్రొగ్రామ్ ఆఫీసర్ బివి శివప్రసాద్‌రెడ్డి, డా.ఎస్ నాగచంద్రుడు, డా.కె వెంకటరత్నం, డా.కె విజయుడు, యూనివర్శిటి ఫిజికల్ డైరెక్టర్ డా.శివ కిశోర్ పాల్గొన్నారు.

## లద్దె పురుగుతో ఆందోళన వద్దు

**– ఏడీఏ ఖాద్రి, ఏఓ గణేష్**



**మంత్రాలయం, సెప్టెంబరు9, ప్రభాతవార్త;** ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పత్తి పంటలో ఉన్న లద్దె పురుగుతో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏడీఏ మహమ్మద్‌ఖాద్రి, ఏఓ జీరా గణేష్‌లు అన్నారు. మంగళశారం మండలంలోని చిలకలడోణ, మాలపల్లి గ్రామాల్లో రైతులు సాగుచేసిన పత్తి పంటను పరిశీలించారు. పంటను ఆశిస్తున్న లద్దె పురుగును పరిశీలించారు. వారు మాట్లాడుతూ లద్దె పురుగుతో పంటకు ఎటువంటి నష్టం లేదన్నారు. లద్దె పురుగు నివారణకు ఎటువంటి క్రిమి సంహారక మంఉలు పిచికారి చేయకూడదన్నారు. అదేవిధంగా మెగ్నిషియం లోప నివారణకు మెగ్నిషియం సల్ఫేట్‌ను పిచికారి చేయాలన్నారు. వీరి వెంట ఏఈఓ తిరుమల్‌రెడ్డి, మోతుబరి రైతు రత్నం పాల్గొన్నారు.

## మూగ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :**




విశాఖ సీతమ్మధారలో మైనర్ మూగబాలికపై ఇద్దరు యువకులు మద్యం మత్తులో అత్యాచారానికి పాల్పడిన ధుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిజేబుల్డ్‌రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపి వ్యవస్థాపక అధ్యక్షులు డి.పి.మస్తాన్‌వలి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జగజ్జనని నగర్‌లో ఉన్న కార్యాలయంలో ఆయన మాట్లాడుతు సభ్య సమాజం తలవంచుకునేలా అత్యంత నీచంగా దివ్యాంగుల పైన కూడా అత్యాచారాలు జరుగుతుంటే రాష్ట్ర హోంమంత్రి అనిత మహిళా అయినప్పటికి మహిళలపై అత్యాచారాలు, దాడులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు జరగడం దురదృష్టకరమన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఈ ఘటనపై పూర్తి విచారణ చేసి ధోషలకు దివ్యాంగుల చట్టం ప్రకారం కఠిన శిక్ష విధించి ఆ కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాక్షులు కిరణ్కుఉమాఆర్, సభ్యులు జాకీర్, కేశవ, జిలాన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవతో మెరుగైన వైద్యం..

**రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు : జిల్లా కలెక్టర్**



**కర్నూలు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**
డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్యం అందించే పథకమని, రోగుల నుండి డబ్బు తీసుకోవడం సముచితం కాదని కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని, కమర్షియల్ పద్ధతిలో ఆలోచన చేయకూడదని కలెక్టర్ ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు.. ఆసుపత్రికి ఎవరైనా రోగులు వచ్చినప్పుడు వారు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కార్డు మర్చిపోయిన ఎడల వారిని ముందుగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఎన్రోల్ చేసి ఉచితంగా ఓపి పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు. ఆసుపత్రి యాజమాన్యాలు రోగుల నుండి డబ్బు తీసుకుంటు న్నట్లు ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన ప్రజాబి .ప్రాయ సేకరణలో తేలిందన్నారు.. నగరంలోని అమీలియో, ఏం ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, స్టార్ కేర్, ఒమేగా ఆసుపత్రులలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందాయన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.. ఏం ఎస్ ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారు సమావేశానికి హాజరు కానందున నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. ఆసుపత్రులకు ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వం నుండి పెండింగ్ లో ఉన్న బకాయిలకు సంబంధించి డిఓ లెటర్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.ఎంవిఎన్ఎస్వి. భాస్కర్ రెడ్డి, ఇంచార్జ్ డి ఎం హెచ్ ఓ డా.లలిత దేవి, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా , ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులకు రూ.1200 మద్దతు ధర చెల్లించేందుకు రూ.10 కోట్లు మంజూరు

**: ఉల్లి కొనుగోళ్ల ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలి**
**: ప్రతి రోజూ 500 మెట్రిక్ టన్నుల ఉల్లిని ఇతర ప్రాంతాల మార్కెట్‌లకు తరలించేలా చర్యలు తీసుకోవాలి**

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త :**
అర్లీ ఖరీఫ్ లో పండించిన ఉల్లి రైతులకు రూ.1200 ల మద్దతు ధర చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు..ఉల్లి కొనుగోళ్ల అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కొనుగోళ్ల కమిటీ సమావేశాన్ని టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి కొనుగోళ్ల ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఆధార్, బ్యాంకు అకౌంట్ తదితర వివరాలను తీసుకుని, ఎక్కడా పొరపాట్లు లేకుండా ఉల్లి కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్లీ ఖరీఫ్ లో పండించిన ఉల్లి పంటను మద్దతు ధర రూ.1200 లతో కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 10 కోట్లు మంజూరు చేసినందున, వ్యత్యాసపు ధర ను రైతులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు సెప్టెంబర్ 20 వ తేదీ దాకా అర్లీ ఖరీఫ్ పంట వచ్చే అవకాశం ఉందని హార్టికల్చర్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మార్కెట్ యార్డ్ కు వచ్చే ఉల్లి ఫీల్డ్ నుంచి వస్తోందా లేక ఏమైనా రీసైక్లింగ్ జరుగుతోందా అని పరిశీలించేందుకు 5 మంది హార్టికల్చర్ అధికారులను మార్కెట్ యార్డ్ లో విధులు నిర్వర్తించేలా నియమించాలని కలెక్టర్ జిల్లా హార్టికల్చర్ అధికారి ని ఆదేశించారు. ఉల్లి పంట తీసుకువచ్చే వాహనాలు ట్రాఫిక్ జాం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ యార్డ్ సెక్రెటరీని ఆదేశించారు. నంద్యాల, కడప జిల్లాల హోల్ సేల్ మార్కెట్ లకు తరలించేందుకు వీలుగా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఉల్లి పంట పండించని మండలాల్లో ఎఫ్ పి షాపులకు తరలించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు..జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ ఈ రోజు 200 టన్నులు తాడేపల్లిగూడెంకు, 200 టన్నులు హైదరాబాదుకు, రైతు బజార్ కు 80 టన్నులు పంపుతున్నామని వివరించారు.టెలి కాన్ఫరెన్స్ లో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్క్ ఫెడ్ డీఎం రాజు, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి పాల్గొన్నారు.

## జింకవంక సమస్య నుండి రైతులను కాపాడుకుంటా..

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.**



**ఆదోని రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**
ఆదోని మండల పరిధిలోని మండగిరి రైతుల ప్రధాన సమస్యను పరిష్కరించడానికి ఆదోని ఎమ్మెల్యే ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి రైతుల అభ్యర్థన మేరకు జింకవంక స్థలానికి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీవీ పార్థసారథి మాట్లాడుతూ ఆదోని పట్టణం నుండి ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ(జగనన్న కాలనీ) కి వెళ్లే ప్రధాన రోడ్డులో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలకు మీరు వర్షపు వరద నీరు చేరి చెరువును తలపించే విధంగా ఉండడంతో సుమారు 150 ఎకరాల రైతులు పచ్చని పంట పొలాల్లో వర్షపు వరద నీరు చేరడంతో వేసిన పంట మొత్తం వర్షపు నీటిలో నాశనం అయిపోయిందని మా సమస్యను పరిష్కరించాలంటూ ఆదోని ఎమ్మెల్యేకు విన్నవించడంతో మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించి గతంలో ఎలా ఉండేదో అలాగే వర్షపు నీరు పంట పొలాల నుండి జింక వంక రూపము లో వెళ్లిపోయే విధంగా చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి వారు ఎదురొచ్చిన పట్టించుకోవద్దని రైతులకు ఎటువంటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు పలువురు రైతులు పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఆర్ ఐ ,పంచాయతీ రాజ్ శాఖ డి ఇ రాణి , ఏ ఈ లతో పాటు మరికొందరు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**- బాధితులకు అండగా ప్రభుత్వం**
**- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, సెప్టెంబరు9, ప్రభాతవార్త;**
అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా బాధితులకు పంపిణీ చేశారు. గడివేములలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న గోగుల పెద్ద కాశన్నకు రూ.1,35,485, చర్ల రమాదేవికి రూ.25,541 చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమలో గడివేముల మండల కన్వీనర్ మరియు సింగిల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చుక్కులను విడుదల చేసిన సీఎం చంద్రబాబునాయుడికి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.


## సి.ఎం.రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి

**మిడుతూరు,సెప్టెంబరు 9,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కొరకు సి.ఎం.రిలీఫ్ పండ్ అందజేసి ఆదుకుంటున్నదని దీనిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మిడుతూరు మండల పరిధిలోని వీపనగండ్ల, మిడుతూరు, సున్నంపల్లి, తలముడిపి, రోళ్ళపాడు,చెరుకుచెర్ల గ్రామాలలోని లబ్దిదారులకు ఇంటింటికి వెళ్ళి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, కమతం రాజశేఖర్‌రెడ్డి, వడ్డే జయరాముడు, స్వామిరెడ్డి, నాగేంద్ర, సర్వోత్తమరెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కుందూనదిలో కృత్తిమ వరదలను.. నివారించండి

**నంద్యాల జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేసిన బొజ్జాదశరథరామిరెడ్డి**



**నంద్యాల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :**
పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులర్ నుంచి విడుదల చేస్తున్న కృష్ణాజలాల్లో సగానికిపైగా కుందూనదిలోకి విడుదల చేయడం వల్ల కృత్తిమ వరదలతో రైతు పంట పొలాలు జలమయమవుతున్నాయని , కుందూనదిలోకి విడుదల చేసే నీటిని గణనీయంగా తగ్గించాలని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారిగనియాకు రాయలసీమసాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి విన్నవించారు. సమితి కార్యవర్గసభ్యులు, వరదనీటి ముంపునకు గురైన పాములపాడు, కోవెలకుంట్ల, పెద్ద ముడియం మండల రైతు ప్రతినిధులతో బొజ్జాదశరథ రామిరెడ్డి కలెక్టరును కలిశారు. కుందూనదిలో వరదలతోపాటు బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోరుకల్లు రిజర్వాయరు వరకు కృష్ణాజలాలను తీసుకుని పోయే ప్రధానకాలువ సామర్థ్యాన్ని 22,000 క్యూసెక్కులకు పెంచినప్పటికి కొన్ని వంతెనలు, అక్విడెక్టుల నిర్మాణాలు పూర్తికాకపోవడం వల్ల 10,000 కూసెక్కులకు మించి నీటిని తరలించలేని పరిస్థితిలో కూడ 13,000 కూసెక్కుల నీటిని తరలించడంతో పాములపాడు మండలంలో పొలాలు మునగడం, జోము ఉండటంతో వేలాది ఎకరాల్లో రైతులు నష్టపోతున్న విషయాన్ని కలెక్టరు దృష్టికి బొజ్జా తీసుకొచ్చారు. ఈ వరదల వల్ల పంటనష్టపోవడం, ఉప్పొంగడంతో భూమిఇ వ్యవసాయానికి పనికి రాకుండ పోవడం, పొలాలు కోతకు గురికావడం తదితర ఇబ్బందులను ఆయన కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైఎస్.రెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి, ప్రచారకార్యదర్శి నిట్టూరు సుధాకరరావు, కార్యవర్గసభ్యులు కృష్ణమోహన్‌రెడ్డి, కుందూపరిరక్షణ సమితి నాయకులు డా.శ్రీధర్‌రెడ్డి, కడపజిల్లా పెద్దముడియం రైతుల ప్రతినిధి బసవేశ్వర రైతుసంఘం కార్యదర్శి ఎంసి.కొండారెడ్డి, పాములపాడు మండల రైతులు వెంకటేశ్వర్లు, చిన్న ఆవులరెడ్డి, కోవెలకుంట మండల రైతుల ప్రతినిధి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతం..!

- **కూటమి ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ఎండగడదాం...**
- **రైతులను విస్మరించిన కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదాం**
- **ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూదన్, ఎమ్మిగనూరు ఇన్‌చార్జి బుట్టా రేణుక**



**ఆదోనిలీగల్, సెప్టెంబరు9, ప్రభాతవార్త;**
కూటమి ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ఎండగడదాం... రైతులను విస్మరించిన కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని వైఎస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా. మధుసూదన్, ఎమ్మిగనూరు ఇన్‌చార్జి బుట్టా రేణుక పిలుపునిచ్చారు. మంగళవారం వైఎస్సార్సీపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వైఎస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రదీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక, జయనాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేలాది మంది రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి అన్నదాత పోరు కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా ర్యాలీగా చేపట్టి సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. రైతులకు ఎరువులతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని నినాదాలు చేస్తూ భీమాస్ సర్కిల్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ రోడ్డు మీదుగా సబ్‌కలెక్టర్ కార్యాలయ వరకు ర్యాలీగా వెళ్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం అందించారు. అనంతరం వైఎస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రదీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక, జయనాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా రైతులకు దగా చేస్తూ ఎరువుల కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ రైతులను అన్నివిధాలుగా వంచనకు గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం కోసం ప్రజలకు సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను అన్నివిధాలా మోసం చేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదన్నారు. రైతులను అవహేళన చేస్తున్న సీఎం పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. చంద్రబాబుకి ఎప్పుడు కూడా రైతులమీద ఏ మాత్రం ప్రేమ లేదన్నారు. గతంలో కూడా వ్యవసాయం దండగన్న చంద్రబాబుకు రైతులమీద ప్రేమ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా నిలబడిన ఏకైక వ్యక్తిగా, రైతులపక్షపాతిగా జగన మోహన్‌రెడ్డి ఉండేవారన్నారు. రైతులను విస్మరించిన ఏ పార్టీ కూడా మనుగడ సాగించదని, చంద్రబాబు నాయుడు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబుకు బుద్ధి చెప్పే రోజులు త్వరలో రాబోతున్నాయని, 15 నెలల్లోనే ఈ కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కచ్చితంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు అన్నిరకాలుగా అండగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారన్నారు. వ్యవసాయాన్ని అన్ని రకాలుగా కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షులు బి.దేవా, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నల్లారెడ్డి, మండలాధ్యక్షులు గురునాథ్‌రెడ్డి, మాజీ స్టేట్ డైరెక్టర్ హందుబాషా, తాయన్న, రామకృష్ణ, నారే రామలింగేశ్వర్, భాస్కర్, శేషిరెడ్డి, ఏసోబు, ఫయాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, నాగరాజు, బాబు, మల్లి, కోటిరెడ్డి, గంగాధర్, చంద్రశేఖర్, నారి, నారాయణ, వెంకటేష్, అశోక్, తిమ్మప్ప, సునర్‌ఖాదర్, అమాన్, ఇర్ఫాన్, సోమలింగ, ఈరన్న, చిన్న కిషోర్, భీరప్ప, తిక్కన్న, సుధాకర్, రమేష్, రామకృష్ణారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అడుగడుగున కూటమి మోసపూరిత పాలనపై.. వైసిపి ధ్వజం

**: శ్రీశైలం నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన అన్నదాత పోరు**
**: నందికొట్కూరు - శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జీల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ**
**: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో హోరెత్తిన వైసిపి**



**ఆత్మకూరు, సెప్టెంబర్09, ప్రభాతవార్త:**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో అన్ని అసెంబ్లీ స్థానాలలో యూరియా బ్లాక్ మార్కెట్ దందాకు దరలిపోతున్న విషయాని దృష్టిలో ఉంచుకోని ఆర్‌డిఓ కార్యాలయాలలో వినతి పత్రం అందించే విదంగా అన్నదాత పోరుయాత్రను మంగళవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో వైసిపి కార్యాలయం నుంచి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త సుధీర్ దారా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి పెద్దఎత్తున్న రైతుల మధ్యలో ర్యాలీని కొనసాగిస్తూ ఆర్‌డిఓ కార్యాలయం వరకు రైతన్నలు పార్టీ అభిమానులు రెండు నియోజకవర్గాల ప్రజలు పెద్దఎత్తున్న తరలి వెళ్లారు. ముందుగా ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగజ్యోతికి రైతు సమస్యలపై కూటమిపాలన చేస్తున్న వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో రైతులకు యూరియా అందకపోవడంతో రైతులు సాగు చేస్తున్న పంటలు నట్టేట మునిగి పోతున్నాయని గుర్తు చేశారు. ఒక వైపురైతులకు మార్కెట్ ధరలు లేక ఉల్లి, మిర్చి, వరి రైతులు రోడ్డున పడుతున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి పాలనలో రైతన్నలకు అడుగడుగున మోస పూరిత పరిపాలన చేస్తే సహించేది లేదని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగానిలిచే విదంగా వైసిపి ఉంటుందని వివరించారు. అనంతరం నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త సుధీర్ దారా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైసిపి వర్కింగ్ అధ్యక్షుడు నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పిలుపుతో నియోజకవర్గంలో యూరియా కొరత అధికంగా ఉండడం రైతన్నలకు సరైన ఎరువు అందకపోవడంతో నియోజకవర్గ రైతులు నష్టపోతున్నారనే విషయాని దృష్టిలో ఉంచుకోని అన్నదాత పోరు యాత్రకు నియోజకవర్గం నుంచి వేలాది సంఖ్యలో జనసమీకరణతో తరలి రావడం జరిగిందని అన్నారు. దాదాపు యూరియా మాఫియా చేస్తూ రైతులకు ఎకరకు 5 మూటల నుంచి అందించాల్సిన యూరియా కూటమి నేతలు బ్లాక్ మారె ్కట్‌లో తరలించే విదంగా పరిపాలన చేస్తున్నారన్నారు. ఎరువులు అధిక ధరలు తగ్గించని కూటమి పాలనను గద్దె దించే వరకు వైసిపి పోరు ఆగదని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు, వైసిపి పార్టీకి అండగా నిలిచి రాబోయో ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలుపించుకునే విదంగా ప్రజలోకి కూటమి మోస పూరిత పథకాలను వివరిస్తామని తెలియజేశారు. 250 - 300 కోట్ల వరకు యూరియా బ్లాక్ మార్కెట్ దందా కొనసాగడంలో కూటమి పాలకులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సన్న, చిన్న కారు రైతులు యూరియా కొరత ఉండడంతో పంట మధ్యలో ఆగిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం వైసిపి నాయకులు పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్‌మీర్, మైనార్టీ సీనియర్ నాయకులు మోమిన్ ముస్తాఫ, బైరాపురం మహెబుబ్‌బాష, మారుబోతుల విజయ్‌చౌదరి, సుల్తాన్, నియోజకవర్గం లోని వివిద మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు దరగమ్మ, పాణ్యం పార్వతి, షఫివూన్‌లతో పాటు నందికొట్కూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కొత్తపల్లి మండల జడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, మండల ఎంపిపి సుధాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుకిందపడి బాలుడు మృతి



**అవుకు రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా అవుకు మండలం సుంకేసుల గ్రామంలో స్కూల్ బస్సుకింద 19 నెలల చిన్నారి మృతిచెందాడు. అక్క స్కూల్‌కు వెళ్తున్న సమయంలో బస్సు వరకు వెంట వెళ్లిన బాలుడు. బాలుడు ఉన్నాడన్న విషయం గమనించని డ్రైవర్ బస్సు వెనకవైపు ఉన్న మహిధర్‌ను ఢీకొనడంతో బాలుడు అక్కడిక్కడే మృతిచెందాడు. బాలుని మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నారు. బాలుని తల్లిదండ్రులు శ్రీనివాసులు, మీనాక్షిలు రోధిస్తున్న తీరు చూపరులను కలిచివేసింది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పారిపోయాడు.

## సులువాయి విద్యార్థి బస్సు కోసం పడిగాపులు



**హోళగుంద సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :**
సులవాయి గ్రామ సమయానికి బస్ నడపాలని బస్సు విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు గ్రామస్తులు బస్ ను అడ్డుకున్నారు సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సులవాయి పెద్దహేట మూగమనగుంది సమతగేరి దాదాపు 100 మంది విద్య కోసం హోళగుందకు వస్తున్నటువంటి బస్సులను పాఠశాల కళాశాల సమయానికి అనుకూలంగా నడపాలని విద్యార్థులు కోరారు. తాము ప్రతిరోజు పాఠశాల కళాశాలకు వస్తున్నప్పటికీ బస్సుల ఆలస్యంతో తమకు ఆబ్సెంట్ పడుతుందని ఇదేవిధంగా ఆబ్సెంట్ పడితే హాజరు తక్కువ ఉందని హాల్ టికెట్లు ఇవ్వక పరీక్షలకు కూడా కూర్చోబెట్టరని విద్యార్థులు తెలిపారు.సాయంత్ర సమయంలో కూడా ఇంటికి వెళ్లేసరికి రాత్రి 7 ఐతుందని విద్యార్థులు తెలియజేసారు పోయాయని ఆర్టీసీ అధికారులను అడిగితే రోడ్లు బాగా లేకపోతే మేమేం చేయాలని మీ ఊరికి త్వరలోనే సర్వీసులను నిలిపివేస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. బస్సును అడిగితే రోడ్ల గురించి చెబుతున్నారని ప్రభుత్వం రోడ్లు వేయకపోతే తామేం చేయాలని ప్రశ్నించారు. తమకు పాఠశాల కళాశాల సమయానికి అనుకూలంగా బస్సులు, హెల్గుందకు సర్వీస్ లు నడపాలని కోరారు. ఇంతకుముందే అడిగినప్పటికీ అధికారుల నుండి స్పందన లేదని ఇదే జరిగితే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. సులవాయ్ ముగుమానేగుంది విద్యార్థులు గ్రామ ప్రజలు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేనే రాజు... నేను మంత్రి

**- తహసీల్దార్ హక్కులను కాలరాస్తున్న సీనియర్ అసిస్టెంట్**
**- తహసీల్దార్ కార్యాలయానికి అడ్డుగా సీనియర్ అసిస్టెంట్ కారు**
**- ప్రజలకు, రైతులకు తప్పని తిప్పలు**

**మంత్రాలయం, సెప్టెంబరు9, ప్రభాతవార్త;**
మంత్రాలయం మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీనియర్ అసిస్టెంట్ కారు రైతులకు ప్రజలకు అడ్డుగా ఉంది. ఈ స్థలంలో ప్రోటోకాల్ ప్రకారం మండల మెజిస్ట్రేట్ అయిన తహసీల్దార్ కారు ఉండాలి. అయితే కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ తహసీల్దార్ హక్కులను కాలరాస్తూ ఆ స్థలంలో సీనియర్ అసిస్టెంట్ కారును పార్కు చేశారు. దీంతో కార్యాలయానికి వచ్చే విద్యార్థులు, రైతులు, ప్రజలు, కార్యాలయ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం వికలాంగులు, గర్భిణీలు ఈ కార్యాలయానికి వస్తుంటారు. కారు అడ్డుగా ఉండడంతో కింద పడి గాయాలయ్యే అవకాశాలు ఉన్నాయి. వేలకు వేలు రూపాయలు ప్రభుత్వ వేతనం తీసునే సీనియర్ అసిస్టెంట్ కనీస పరిజ్ఞానం మరిచి నన్ను ఎవరు ఏమంటారు లే అనే ధీమాతో కారును అడ్డంగా నిలిపారు. గతంలో ఈ అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నాకు డబ్బులు అవసరం లేదు, తహసీల్దార్ అడుగుతున్నట్లు కార్యాలయానికి వచ్చిన రైతులతో బాహాటంగానే డబ్బులు లంచంగా అడుగుతున్నారు. ఈ అధికారి ఇంత చేస్తున్నా తహసీల్దార్ మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ సీనియర్ అసిస్టెంట్‌ను వెనకేసుకురావడం గమనార్హం. కారు కార్యాలయానికి అడ్డుగా ఉంచినా తహసీల్దార్ మాత్రం ఒక్కమాట కూడా అనకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

